# నమస్తే తెలంగాణ

# నల్లగొండ

ఆదివారం 9 అక్టోబర్ 2022 పేజీలు : 2




కొరటికల్‌లో మాట్లాడుతున్న రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)ను భారీ మెజార్టీతో గెలిపించాలి


రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

కొరటికల్, దుబ్బకాల్వ గ్రామాల్లో టీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు

మునుగోడు, అక్టోబర్ 9 : మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కొరటికల్‌లో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశాఆలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారం, ప్రేమతో టీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలువడం ఖాయమన్నారు. మునుగోడు ఉప ఎన్నికను యావత్ దేశం చూస్తుందన్నారు. రూ.22వేల కాంట్రాక్టులకు అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మూడేండ్లు పదవిలో ఉండి ఏ ఒక్క పని చేయని కోమటిరెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నమ్మిన ప్రజలను నట్టేట ముంచిన ఆయన ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ప్రజలు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మతోన్మాద శక్తులను అడ్డుకునేందుకు టీఆర్‌ఎస్ బీఆర్‌ఎస్‌గా అవతరించిందన్నారు. టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి ఓట్లు వేయించాలని సూచించారు. కొరటికల్ ఎంపీటీసీ పరిధిలో అత్యధిక ఓట్లు సాధించి పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.


'బీజేపీ మా బతుకులతో ఆటలాడుతున్నది. కొత్తకొత్త చట్టాలు తీసుకొచ్చి ఆగం చేస్తున్నది. ఉద్యోగం సరిగా చేసుకోలేక.. కుటుంబాలు సరిగా చూసుకోలేక నరకయాతన పడుతున్నం. జీతాలు పెంచే ప్రయత్నం చేయకపోగా.. పనిగంటలు పెంచి ఇబ్బందుల పాలు చేస్తున్నది. కార్మికుల ఉపాధి, సంక్షేమంపై దెబ్బ కొడుతున్నది. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెబుతాం. బీఆర్‌ఎస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటం. కూసుకుంట్లతోనే మునుగోడు బాగపడతది. అందుకే ఆయనకే అండగా ఉంటాం. ప్రచారంలో కూడా పాల్గొంటం' అని కార్మిక లోకం ముక్తకంఠంతో చెబుతున్నది.

# టీఆర్‌ఎస్‌కే కార్మిక లోకం జై




### ముక్తకంఠంతో మద్దతు తెలిపిన కార్మిక సంఘాలు

- మనసున్న కూసుకుంట్లను గెలిపించుకుంటామని ప్రతిన
- మా బతుకులతో ఆడుకుంటున్న బీజేపీకి బుద్ధి చెబుతామని వెల్లడి
- కార్మికుల కోసం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు
- కరోనా టైంలో డ్రైవర్లకు క్వార్టర్లీ ట్యాక్స్ మాఫీ
- కార్మికుల ఉపాధి, సంక్షేమంపై దెబ్బ కొడుతున్న బీజేపీ



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో కార్మికులను అన్ని విధాలుగా ఆదుకున్న టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్) సర్కారుకు కార్మికులు, కార్మిక సంఘాలు జై కొడుతున్నాయి. బీఆర్‌ఎస్ తప్పక గెలుస్తుందని, గెలువాల్సిన పార్టీ అని ఘంటాపథంగా చెబుతున్నాయి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా అండగా ఉండే సీఎం కేసీఆర్ తమకు కొండంత ధైర్యం అని అంటున్నాయి. మునుగోడు ఉప ఎన్నికలో కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి కారు గుర్తుకే ఓటు వేస్తామని ఆయా సంఘాల నేతలు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న అనేక కంపెనీలు, పరిశ్రమలు, డ్రైవర్లు, ఇతర రంగాల కార్మికులు బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తున్నాయి. నియోజకవర్గంలోని చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో వందల సంఖ్యలో కంపెనీలు, పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అదే విధంగా అన్ని మండలాల్లో నేత, గీత కార్మికులు, భవన నిర్మాణ కూలీలు, లారీ, ఆటో, బస్ డ్రైవర్లు ఉన్నారు. ఆదివారం చౌటుప్పల్‌లో మంత్రులు జగదీశ్ రెడ్డి, మల్లారెడ్డి సమక్షంలో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో కార్మికులు పాల్గొన్నారు.

### కార్మికుల సంక్షేమ సర్కారు..

స్వరాష్ట్రంలో కార్మిక లోకం చీకట్ల నుంచి వెలుగులోకి వచ్చింది. తెలంగాణలో కార్మికుల కష్టాలు తీరాయి. వలస కార్మికులతోపాటు మనవారికీ చేతినిండా పని కల్పిస్తూ భరోసా కల్పిస్తున్నది. రాష్ట్రంలో అర్హులైన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు అందిస్తున్నది. చేనేత కార్మికులు, గీత కార్మికులు పింఛన్లు ఇస్తున్నారు. ఆటో కార్మికులకు పన్ను రద్దు చేసింది. కరోనా సమయంలో డ్రైవర్లు తీవ్ర నష్టాల పాలవడంతో ఆరు నెలలపాటు క్వార్టర్లీ ట్యాక్స్‌ను మాఫీ చేసింది. నేతన్నలకు బీమా పథకం తెచ్చింది. కార్మికులకు రసాయనాలు, నూలుపై సబ్సిడీ ఇస్తున్నది. గీత, మత్స్యకారులకు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నది. భవన నిర్మాణ కార్మికుల పిల్లల వివాహానికి నగదు సాయం అందిస్తున్నది. ప్రమాద, వైద్య, బీమా, ప్రసూతి సాయం, సహజ మరణ బీమా, అతిమ యాత్ర ఖర్చులు


మిగతా 2లో..


---

- ఆయన స్వప్రయోజనాల కోసమే మునుగోడు ఉప ఎన్నిక
- ఎన్ని జిమ్మిక్కులు చేసినా మునుగోడులో టీఆర్‌ఎస్‌దే గెలుపు
- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- ఆరెగూడెం, గుండ్లబావిలో ఎన్నికల ప్రచారం
- కాంగ్రెస్, బీజేపీ నుంచి 150మంది టీఆర్‌ఎస్‌లో చేరిక



ఆరెగూడెంలో కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలను టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)లోకి ఆహ్వానిస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

## రాజగోపాల్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలి

చౌటుప్పర్ రూరల్, అక్టోబర్ 9 : రూ.22 వేల కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయిన దోపిడీ దొంగ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆయన స్వప్రయోజనాల కోసమే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి మండిపడ్డారు. ఆదివారం మండలంలోని ఆరెగూడెం, గుండ్లబావి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో సుమారు 150 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 18 ఏండ్లుగా రాజగోపాల్‌రెడ్డి దోపిడీ చేస్తూ కోట్లు సంపాదించాడని ధ్వజమెత్తారు. మళ్లీ మోదీ, అమిత్‌షాలతో కలిసి ప్రజలను మోసం చేసేందుకు మునుగోడు ఉప ఎన్నిక రూపంలో వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుగోడు ఎన్నికలో రాజగోపాల్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ ఎనిమిదేండ్ల పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశమంతా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటుందని తెలిపారు. బీజేపీ పాచిపోయిందని, కాంగ్రెస్‌కు దిక్కుదివానా లేదని ఆయన విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సర్పంచ్ మునగాల ప్రభాకర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, పీర్జాదిగూడ మేయర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.